# Department of TELUGU

**ST ANN'S COLLEGE FOR WOMEN**

Autonomos, Affiliated to Osmania University
NAAC Reaccredited with A+ Grade & College with
Potential for excellence by UGC

తేది :
29-08-2021

సంచిక-2


లేఖిని
LEKHINI


## రాయప్రోలు సుబ్బారావు

దేశభక్తి భావన ఒక గొప్ప భావన . దేశమంటే మట్టి కాదోయ్ , దేశమంటే మనుషులోయ్ అన్న కవి గురజాడ కవిత్వ పాదాలు ఏ దేశపౌరుడికి మంత్రోపదేశాలు ...

ఏ దేశమేగినా ఎందుకాలిడినా

ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనిన
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము
శ్రీలు పొంగిన జీవగడ్డయి
పాలు పారిన భాగ్యసీమయి
వ్రాలినది ఈ భరతఖండము
భక్తిపాడర తమ్ముడా!
వేదశాఖలు పెరిగె నిచ్చట



ఆదికావ్యం బందె నిచ్చట ..... అన్న రాయప్రోలు సుబ్బారావు కవిత్వ పంక్తులు దేశాభివృద్ధికి బాటలో నడిచేందుకు భావుకతను కలిగిస్తోంది %ా% నవ్య కవితా పితామహునిగా పేరుపొందిన రాయప్రోలు సుబ్బారావు (మార్చి 17, 1892 – జూన్ 30, 1984) తెలుగులోభావ కవిత్వానికి ఆద్యుడు. ఈయన 1913లో వ్రాసిన తృణకంకణముతో తెలుగు కవిత్వములో నూతన శకము ఆరంభమైనదని అంటారు. ఇందులో ఈయన అమలిన శృంగార తత్వాన్ని ఆవిష్కరించాడు. ప్రేమ పెళ్ళికి దారితీయని యువతీయువకులు స్నేహితులుగా మిగిలిపోవడానికి నిర్ణయించుకున్న.


**హర్ ప్రీత్ కౌర్**
**మొదటి సంవత్సరం**
**బి. కామ్. బిసినెస్ అనెలిటిక్స్**


## తెలంగాణ సాహిత్య యోధుడు సురవరం



ప్రతాపరెడ్డి

సురవరం ప్రతాపరెడ్డి 1896 మే 28 న మహబూబ్ నగర్ జిల్లాలోని ఇటిక్యాలపాడులో జన్మించాడు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయినా, చిన్నాన్న ప్రోత్సాహంతో స్వగ్రామంలో ప్రాథమికవిద్యను కొనసాగించి, హైదరాబాద్‌లో ఇంటర్మీడియట్, మద్రాస్ ప్రెసిడెన్సీ కళాశాలలో బి.ఎ, తిరువాన్‌కూరులో న్యాయ శాస్త్రాన్ని అభ్యసించారు. నిజాం రాష్ట్రంలో ఉండడం వల్ల ఉర్దూ తప్పనిసరిగా వచ్చేది. తెలుగు, సాంస్కృతం, ఇంగ్లీషు, ఉర్దూ భాషల్లో పాండిత్యం సంపాదించారు.

సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణ సాహితీరంగంలో శిఖరసమానుడు. తెలంగాణ మాగాణంలో అక్షర సేద్యం చేసిన కృషీవలుడు. రచయితగా, పండితుడిగా, చరిత్ర పరిశోధకుడుగా, పత్రికా సంపాదకుడిగా, సామాజిక కార్యకర్తగా, స్వాతంత్ర్యోద్యమకారుడిగా అన్ని రంగాలలో తనదైన ముద్రను వేసి భావి తరాలవారికి ఆదర్శంగా నిలిచారు.

అనేక భాషలు అభ్యసించాడు. మంచిపండితుడు. 1926 లో ఆయన నెలకొల్పిన గోలకొండ పత్రిక తెలంగాణ సాంస్కృతిక గమనంలో మైలురాయి. తెలంగాణలో తెలుగు భాషా వికాసానికి దోహదపడే విధంగా 'గోల్కొండ పత్రిక'ను తీసుకొచ్చారు. గోలకొండ పత్రికసంపాదకీయాలు నిజాం ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించాయి. నిజాం ఆగ్రహించి సంపాదకీయాలు సమాచార శాఖ అనుమతితోనే ప్రచురించాలని నిబంధన పెట్టాడు. దాన్ని తిప్పికొడుతూ ప్రతాప రెడ్డి ప్రపంచ మేధావుల సూక్తులను సేకరించి సంపాదకీయానికి బదులుగా ప్రచురించాడు.

నిజాం నిరంకుశ పాలనలోని తెలంగాణలో తెలుగువారి అణచివేతను వ్యతిరేకిస్తూ, తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి ఎనలేని కృషి చేశారు.

సురవరం చదువు పూర్తి కాగానే జీవనాధారం వెతుక్కుంటూ హైదరాబాద్ వచ్చారు. ఆనాటి హైదరాబాద్ కొత్వాల్ రాజా బహదూర్ వెంకటరామారెడ్డి రెడ్డిహాస్టల్‌ను నిర్వహిస్తున్నారు. కొత్వాల్ కోరిక మేరకు రెడ్డిహాస్టల్‌కు 10 సంవత్సరాలు పనిచేశారు. ఆ సమయంలో ఉన్న విద్యార్థులందరిలోనూ దేశభక్తి భావాలను పెంపొందించి, ఇక్కడి నిజాం రాష్ట్ర ప్రజల దుస్థితిని మార్చాలన్న సంకల్పంతో పనిచేశారు. సామాజికపరంగా, రాజకీయంగా ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు సాధనంగా పత్రికారంగాన్ని ఎంచుకున్నారు. ఆనాటి పరిస్థితుల్లో ఇక్కడి ప్రాంతీయ వార్తలు కూడా మీజాన్, జమీన్, రయ్యత్ వంటి పత్రికల్లో ఉర్దూలోనే ప్రచురితమయ్యేవి. గోలకొండ పత్రికకు ముందు రెండు పత్రికలు ఉండేవి. ఒకటి నల్లగొండ, మరొకటి వరంగల్లు నుండి వెలువడేవి. సురవరం ఎంతో ధైర్యంతో గోలకొండ పత్రికను

ప్రారంభించారు. సురవరం సంపాదకీయాలు ప్రజల్లో నిజాంకు వ్యతిరేకంగా పోరాడాలనే ధైర్యాన్ని ఇచి నిజాం గుండెల్లో దడ పుట్టించారు. ఈ కారణంగానే సంపాదకీయాలు సమాచారశాఖ అనుమతితో ప్రచురించాలనే నిబంధన పెట్టడం జరిగింది. ఆ నిబంధనను సురవరం చాలా తేలికగా తీసుకొని, ప్రపచంలోని మేధావుల గొప్ప గొప్ప సూక్తులతో సంపాదకీయం పుటను ప్రచురించారు. అన్ని రకాల అవరోధాలను అధిగమించి పత్రికను సుమారు 24 సంవత్సరాలు నడిపారు. కొన్ని సంవత్సరాలు న్యాయవాద వృత్తిని చేపట్టి అనేక కేసులు వాదించి విజయం సాధించారు.

## సురవరం రచనలు

సురవరం ప్రతాపరెడ్డి రచనలు అన్నీ విశిష్టమైనవే. సుమారు 40 వరకు వీరి రచనలు ఉన్నట్లు తెలుస్తుంది. ఒక్కో రచనకు ఒక్కో ప్రత్యేకత ఉంది. వీరి రచనల్లో ఇతిహాస పురాణాలకు సంబంధించినవి, మన ధర్మానికి సంబంధించినవి, సమకాలీన సామాజిక స్థితిగతులకు అద్దం పట్టేవి ఉన్నాయి. పద్యం, కవిత్వం, కథలు, నాటకాలు, వ్యాసాలు ఆయా ప్రక్రియల్లో ఆయన రచనా వ్యాసంగం కొనసాగింది. ఆయన రచనల్లో ముఖ్యమైన వాటిలో ఆంధ్రుల సాంఘిక చరిత్ర, రామాయణ విశేషాలు, సురవరం కథలు, మొగలాయి కథలు, హైందవ ధర్మవీరులు, సురవరం ప్రతాపరెడ్డి వ్యాసాలు, సురవరం కవిత్వం, ఉచ్ఛల విషాదము (నాటకం), శుద్ధాంతకాంత (నవల, అముద్రితం), భక్త తుకారాం (నాటకం), గోలకొండ కవుల సంచిక (సంపాదకత్వం), ప్రజాధికారములు, యువజన విజ్ఞానం

## గోలకొండ కవుల సంచిక

తెలంగాణ ప్రాంతంలో కవులు పూజ్యమన్న ఒక పండితుని వాక్యాలకు చాలా బాధపడి సురవరం వారు ఇక్కడి ప్రాంత అస్థిత్వాన్ని సాహిత్యలోకంలో నిరూపించే క్రమంలో చేసిన సాహసోపేతమైన కార్యానికి ప్రతిరూపమే గోలకొండ కవుల సంచిక. ఈ సంచిక ద్వారా తెలంగాణ ప్రాంతంలో వెలుగుచూడని ప్రతిభామూర్తులను, భిన్న కోణాల్లో వారి

ఆలోచనలను వెలుగులోకి తెచ్చారు. 354 మంది రచనలు 11 శాఖలుగా విభజించుకుని మొత్తం 1418 పద్యాలను ఇందులో ముద్రించారు. ఇంకా చాలామంది కవుల పద్యాలు, కవితలు ఇందులో గడువు లోపల రాలేనందున ప్రచురించలేకపోయారు.

శాసన సభ్యుడిగా

1952లో హైద్రాబాద్ రాష్ట్రానికి జరిగిన మొదటి ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గం నుండి శాసనసభకు పోచేటసి విజయం సాధించారు. తెలంగాణాలో భాషాభిమానాన్ని, ఉద్యమస్ఫూర్తిని, సామాజిక చైతన్యాన్ని, రాజకీయ స్థిరతను సాధించే ప్రయత్నం చేసి సఫలీకృతుడైన సురవరం ప్రతాప రెడ్డి 1953 ఆగస్టు 25న కన్నుమూశారు.

**ప్రియాంక**
**హెచ్ పి పి**
**మూడవ సంవత్సరం**

## అడుగు జాడ గురజాడ


సొంత లాభము కొంత మానకో
పొరుగు వారికి తోడు పడవోయ్
దేశమంటే మట్టి కాదోయ్
దేశమంటే మనుషులోయ్


నవయుగ వైతాళికుడు గురుజాడ అప్పారావుగారి కవిత్వ పంక్తులు దేశపౌరులకు దేశం పై భాద్యతను, ప్రేమను, గౌరవమును కలిగిస్తుంది. ప్రతి దేశపౌరుడు దేశం తనకేమి ఇస్తుంది అని కాకుండా దేశం కోసం తనేం చేయ్యాలనే భావనను కలిగిస్తోంది.

అన్నదమ్ముల వలెను జాతులు
మతములన్నీ మెలగవలో నోయి
మతం వేరైతేను యేమోయి
మనసు వొకటై మనుషులుంటే
జాతియన్నది లేచి పెరిగే
లోకమున రాణించు నోయి ………దేశ ప్రగతికి ఐక్యత ఎంతో ముఖ్యం. దేశాభివృద్ధికి ప్రతి పౌరుడిలో భక్తి, ప్రేమ ఉండాలి.


దేశమనియెడి దొడ్డ వృక్షం
ప్రేమలను పూలెత్త వలెనోయ్ …అన్న గురుజాడ పంక్తులు ప్రతి పౌరుడికి మంత్తజపంలాంటిది.

**హన్వీరెడ్డి**
**2వ సంవత్సరం..**
**యస్ సి, ఎమ్.ఎస్.డిస్**









ప్రతి ఏడాది మా కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం ఎంతో ఘనంగా జరుగుతుంది. ఆ వేడుక పరంపరలో 2020 ఆగష్టు 30వ తేదీన సినీ గేయ రచయిత డాక్టర్ వనమాలి గారు విచ్చేసారు... ఆన్లైన్లో అయినా అంగరంగ వైభవంగా జరిగింది మా వేడుక. తెలుగు భాషకు మనమిస్తున్న గౌరవము గురించి చాలా చక్కగా వివరించారు.

కర్ణాటక సంగీతంతోను, తెలుగు వారి కూచిపూడి నృత్యంతోను, పద్యాలతోను ప్రతి తెలుగువారిని పలకరించింది...

తెలుగు విద్యార్థులు తమ భాషా కౌశల్యానికి ఇదొక వారధిగా చేసుకొని అందంగా కార్యక్రమాన్ని అందించారు. అందరి మనస్సులలో హరివిల్లును నింపారు..

## మన విజయం.

నీ కనులను అడుగు  నీవు దాచిన నిజాన్ని చెబుతుంది
నీ పెదవులను అడుగు నీ మౌనానికి కారణం చెబుతుంది
నీ మనసును అడుగు నా బాధకి కారకుడిని చెబుతుంది
నీ వెనుకబడె  పాదాలను అడుగు ముందుకు నడిపించే  మార్గాన్ని చెబుతుంది
నీలో ఉన్న భయాన్ని అడుగు  నీ ధైర్యాన్ని చెబుతుంది
నీ హృదయం చేసే చప్పుడిని  అడుగు  నీ గెలుపుకి నువ్వే మూలమని చెబుతుంది
నీ విలువ నువ్వు ఎప్పుడు పోదులుకోకు
నీ వెంట నువ్వున్నావని గుర్తుంచుకో.......

జి. శ్రీజ
బి కామ్
బిసినెస్ అనలిటిక్స్